విద్యాభివృద్ధికి పెద్దపీట

- ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి
- పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేసిన ఉపాధ్యాయులు

తాండూరు మండలంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరురూరల్, జూన్ 12 : అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి, ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు మండలం, కరణ్‌కోట జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగానే నిధులు విడుదల చేసిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు, మంచినీటి వసతి, తరగతి గదుల నిర్మాణాలతోపాటు పాఠశాల ఆవరణ ఏర్పాటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. బడీడుగల పిల్లందరూ పాఠశాల్లో ఉండేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. ఉపాధ్యాయులందరూ బాధ్యతాయుతంగా పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కరణ్‌కోట జడ్పీహెచ్ఎస్‌లో అదనంగా మూడు తరగతి గదుల నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గౌతాపూర్–కరణ్‌కోట రోడ్డును వారం రోజుల్లో పనులు ప్రారంభం అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతోందనే భావన విద్యార్థులు, తల్లిదండ్రుల్లో భోరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కరణ్‌కోట పాఠశాల అభివృద్ధికి రూ.7 లక్షల నిధులు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తారాసింగ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, మాజీ ఎంపీపీ శరణబసప్ప, ఎంపీటీసీలు శివకుమార్, వసంత్‌కుమార్, హెచ్ఎంలు జి.నర్సిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు జర్నప్ప ముదిరాజ్, జన్నె నాగప్ప, రామచంద్రారెడ్డి, జగదీశ్‌ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్‌మీదితండాలో..

తాండూరు మండలం, రాంపూర్‌మీదితండాలోని పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మనోహర్ మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలు, ఉచితంగా దుస్తులు పంపిణీ చేస్తుండడంతో విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పరశురాం, గ్రామస్తులు ఉన్నారు.

సంగంకలాన్ గ్రామంలో..

తాండూరు మండలం, సంగంకలాన్ గ్రామంలోని పాఠశాలలో బుధవారం ఎంపీపీ అనితాగౌడ్ విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, గ్రామస్తులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య

బషీరాబాద్ : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మైల్వార్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కరుణ, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, నాయకులు వెంకటేశ్‌మహారాజ్, రామునాయక్, బిచ్చిరెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్, ఎంపీడీవో రాఘువులు, ఎంఈవో సుధాకర్‌రెడ్డి, ఏపీఎం పద్మారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల : కులకచర్ల, చౌడాపూర్ మండలాల పరిధిలోని వివిధ పాఠశాలల్లో బుధవారం బడులు ప్రారంభమయ్యాయి. బడులు ప్రారంభం సందర్భంగా వివిధ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు కలిసి పాఠశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూపదుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను అందజేశారు. కులకచర్ల మండలం అంతారం గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మంతు ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు. బిందెంగడ్డతండా ప్రాథమిక పాఠశాలలో చైర్‌పర్సన్ బాలమణి, ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో పాఠశాలను ప్రారంభించారు. పీరంపల్లి గ్రామంలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులను అందజేశారు.

సిద్దులూర్ గ్రామంలో

వికారాబాద్ : మండల పరిధిలోని సిద్దులూర్ గ్రామంలో పాఠశాలలు పునఃప్రారంభం అయినందున బుధవారం పాఠశాల విద్యార్థులకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామంలో ఎంపీపీ చంద్రకళ కమాల్‌రెడ్డి పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్‌లను పంపిణీ చేశారు. మోమిన్‌పేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు రాములు యూనిఫామ్‌లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మర్పల్లి మండల కేంద్రంలో..

మర్పల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాలలో వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు సోహెల్, ఉపాధ్యాయులు శ్రీశైలం, నీలకంఠం, వెంకట్ విద్యార్థులు పాల్గొన్నారు.

రుక్మాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో

పెద్దేముల్ : మండల పరిధిలోని రుక్మాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లను ఉపాధ్యాయులతో కలిసి మండల ఎంపీపీ టి.అనురాధారమేశ్ పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో మొక్కను నాటారు. అనంతరం ఎంపీపీని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం భాగ్యలక్ష్మి, ఏఏపీసీ చైర్‌పర్సన్ సుజాత, ఉపాధ్యాయులు శివకుమార్, రమేశ్, పుష్పలత, వసంత, పంచాయతీ కార్యదర్శి పరమేశ్, ఐకేపీ సీసీ వెంకటేశ్, మాజీ సర్పంచ్ టి.రమేశ్, మాజీ ఉపసర్పంచ్ వీరప్ప, లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్‌లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో..

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం పెద్దేముల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జె.శ్రీనివాసులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ వడ్ల అక్షయ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటలక్ష్మి, రాధా, నఫీజ్ సుల్తానా, సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.

నవాబుపేట : మండల పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, బుక్స్‌ను ఎంపీపీ భవానీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గోపాల్, ఎంపీడీవో అజయ్‌కుమార్, ఎంపీవో విజయ్, హెచ్ఎం పాండు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.

అటెండర్ కుటుంబానికి ఆర్థికసాయం

పెద్దేముల్, జూన్ 12 : మండల పరిధిలోని మంబాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించే అటెండర్ రాములు మృతి బాధాకరమని పెద్దేముల్ ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ ఎస్.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మంబాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటెండర్‌గా విధులు నిర్వహించే రాములు అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంబాపూర్ గ్రామానికి చెందిన చాకలి రాములు అటెండర్‌గా మంబాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నో ఎండ్లుగా విధులు నిర్వహించి పాఠశాలకు ఎనలేని సేవలను అందించాడని, ఆయన మృతి పాఠశాలకు తీరనిలోటని అన్నారు. ఆయన వెంట గ్రామస్తులు ఎండీ. మైపూజ్, కిరణ్‌కుమార్, కిష్టప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby put to notice that my client **Sri Kandala Ravinder Reddy,** S/o. Mohan Reddy, R/o. H.No. 8-101, Uppariguda, H/o. Koheda Village, Abdullapurmet Mandal, Ranga Reddy District has entered into an Agreement of Sale for purchase of piece and parcel of Open Plot No. 178, in Block No. B, admeasuring 282 Sq.yards or equivalent to 235.75 Sq.meters, in Sy.Nos. 164, 165, 166, situated at Koheda Village, Abdullapurmet Mandal, Ranga Reddy District under Thurkayamjal Municipality with **Sri Marepalli Bal Reddy,** S/o. Sanjeeva Reddy, R/o. Door No. 12-13-460, Street No. 1, Arunodaya Apartment, Flat No. S-6, Tarnaka, Hyderabad and paid substantial amount towards advance and part payment.

The General Public are hereby called upon if any person/s is/are having any right, claim, interest or objection he/she/they may approach below mentioned address within seven days from the date of this Publication along with documentary proof in support of their claim and thereafter my client complete the sale transaction and thereafter any claims will not entertained.

(CH. DHANANJAIAH)
Advocate
H.No. 5-5-38/1, Kranthi Hills, Vanasthalipuram, Hyderabad,
Phone No. 7730859183.

PUBLIC NOTICE

The General Public is hereby put to notice that my client **Sri Sanapa Jaya Krishna,** S/o. Late Goopal, R/o. H.No. 11-208, Sai Nagar, Opp. Municipal Office, Ananthapur Town and District has entered into an Agreement of Sale for purchase of piece and parcel of Open Plot No. 179, 180 and 181 in Block No. B, in Sy.No. 164 to 166 each admeasuring 266 Sq.yards, 261 Sq.yards and 236 Sq.yards respectively in all admeasuring 753 Sq.yards or 629.58 Sq.meters, situated at Koheda Village, Abdullapurmet Mandal, Ranga Reddy District with **Smt. Kotha Sujatha,** W/o. Krishna Reddy, R/o. Door No. 12-13-460, Street No. 1, Arunodaya Apartment, Flat No. S-6, Tarnaka, Hyderabad-500 007 and paid substantial amount towards advance and part payment.

The General Public are hereby called upon if any person/s is/are having any right, claim, interest or objection he/she/they may approach below mentioned address within seven days from the date of this Publication along with documentary proof in support of their claim and thereafter my client complete the sale transaction and thereafter any claims will not entertained.

(CH. DHANANJAIAH)
Advocate
H.No. 5-5-38/1, Kranthi Hills, Vanasthalipuram, Hyderabad,
Phone No. 7730859183.

PUBLIC NOTICE

The General Public is hereby put to notice that my client **Sri Kandala Bal Reddy,** S/o. Yadi Reddy, R/o. Koheda Village, Abdullapurmet Mandal, Ranga Reddy District has entered into an Agreement of Sale for purchase of piece and parcel of Open Plot No. 177, in Block No. B, admeasuring 297 Sq.yards or equivalent to 248.29 Sq.meters, in Sy.Nos. 164, 165, 166, situated at Koheda Village, Abdullapurmet Mandal, Ranga Reddy District under Thurkayamjal Municipality with **Sri Marepalli Bal Reddy,** S/o. Sanjeeva Reddy, R/o. Door No. 12-13-460, Street No. 1, Arunodaya Apartment, Flat No. S-6, Tarnaka, Hyderabad and paid substantial amount towards advance and part payment.

The General Public are hereby called upon if any person/s is/are having any right, claim, interest or objection he/she/they may approach below mentioned address within seven days from the date of this Publication along with documentary proof in support of their claim and thereafter my client complete the sale transaction and thereafter any claims will not entertained.

(CH. DHANANJAIAH)
Advocate
H.No. 5-5-38/1, Kranthi Hills, Vanasthalipuram, Hyderabad,
Phone No. 7730859183.

సర్కారు బడుల్లో చక్కటి విద్య

విద్యార్థులకు యూనిఫామ్ అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జూన్ 12 : సర్కారు బడుల్లో సదుపాయలతోపాటు చక్కటి విద్య అందిస్తున్నట్లు పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం పరిగిలోని జడ్పీహెచ్ఎస్ నెం.1లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. బడీడు పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, ఎంపీపీ కరణం అరవిందరావు, జడ్పీటీసీ బి.హరిప్రియ, మాజీ సర్పంచ్ సిద్దాంతి పార్థసారథి, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి, ఎంఈవో హరిశ్చంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.గోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

కులకచర్ల : ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషిచేస్తుందని పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం కులకచర్ల మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలను ప్రారంభించి విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని అన్నారు. మహిళా సంఘాలు బడీడు పిల్లలను బడుల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మ్యాజిక్ బస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఎల్‌సీ క్లాస్‌రూంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, ఎంపీడీవో రామకృష్ణనాయక్, ఎంఈవో అబీబ్‌హైమద్, ఏపీఎం శోభ, ప్రధానోపాధ్యాయులు రాములు, పంచాయతీ కార్యదర్శి సంతోశ్, మాజీ సర్పంచ్ లక్ష్మిఆనంద్, మాజీ ఉపసర్పంచ్ చంద్రభూపాల్ రావు, గ్రామస్తులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమ : పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పించి ఉచిత విద్యను అందిస్తున్నదని ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ అనసూయతో కలిసి ఎమ్మెల్యే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. వారి వెంట స్థానిక ఎంపీటీసీ నవాజ్‌రెడ్డి, ఎంఈవో హరిశ్చందర్, యువ నాయకులు ఈడిగి రాములు, భగవంత్‌రెడ్డి, దోమ యాదయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, చిత్రంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

మండల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

యాలాల, జూన్12: యాలాల మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల చివరి సర్వసభ్య సమావేశానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎంపీపీ బాలేశ్వరగుప్తాతో కలసి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ... మండల పరిధిలో ఇప్పటి వరకు పూర్తికాని ప్రాజెక్టులపై దృష్టి సారిస్తామన్నారు. ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో రోడ్లు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడంతో పాటు ప్రజాసమస్యలపై విస్తృతంగా అధికారులతో వివరణ తీసుకున్నారు. అనంతరం ఎంపీ జుంటుపల్లి ప్రాజెక్టును సందర్శించారు. రైతులు సహకరిస్తే కోట్‌పల్లి తరహాలో జుంటుపల్లి ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. తూము మరమ్మతులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

తొలిరోజు హాజరు అంతంతే..

కొడంగల్, జూన్ 12 : నియోజకవర్గ పరిధిలోని కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో వీధులు, ప్రధాన రహదారులు విద్యార్థులతో కళకళలాడాయి. కాగా తొలిరోజు పాఠశాలలకు విద్యార్థుల హాజరు అంతంత మాత్రంగానే ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు అందజేశారు. కాగా పట్టణంలోని జీసీపీఎస్ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు అక్షయపాత్ర నుంచి టిఫిన్ సరఫరాకాబడేది, పాఠశాల ప్రారంభం రోజు టిఫిన్ సరఫరా కాకపోవడంతో విద్యార్థులు ఉపవాసం ఉండాల్సి వచ్చింది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో హాజరైన కొద్ది మందికి మధ్యాహ్న భోజనం అందించగా, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు.

హోటళ్లు, స్వీట్ హౌస్‌ల్లో తనిఖీలు

నిబంధనలు పాటించిన షాపుకు రూ.5వేల జరిమానా

వికారాబాద్, జూన్ 12 : హోటళ్లు, స్వీట్ హౌస్‌ల్లో నాణ్యతతో కూడిన ఆహారాన్ని తయారు చేయాలని వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ జాకిర్ అమ్మద్ అన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని హోటళ్లు, స్వీట్ హౌస్ తదితర వాటిని తనిఖీలు చేశారు. నిబంధనలు పాటించిన స్వీట్ హౌస్ యజమానికి రూ.5వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులతో పాటు, కలుషిత ఆహారం తినడం వల్ల ప్రజలు రోగాల బారినపడే ప్రమాదం ఉందన్నారు. మున్సిపల్‌లోని హోటళ్లు, స్వీట్ హౌస్‌లు, బేకరీలు, పానీపూరి వంటి ఆహార పదార్థాలు అమ్మేవారు జాగ్రత్తలు పాటించాలన్నారు. నాణ్యత లేని ఆహారం తయారు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఏసు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

సామాజిక తనిఖీకి సహకరించాలి

బొంరాస్‌పేట, జూన్ 12 : మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులపై గురువారం నుంచి గ్రామాల్లో నిర్వహించే 13వ విడుత సామాజిక తనిఖీకి ప్రజలు, కూలీలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీడీవో వెంకన్‌గౌడ్, ఏపీవో మల్లికార్జున్ కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గత ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు రూ.7 కోట్ల ఉపాధిహామీ పనులు జరిగాయని, వీటిని సామాజిక తనిఖీ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారన్నారు. గ్రామాల్లో ప్రజలు, కూలీలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో మహేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

నత్తనడకన అభివృద్ధి పనులు

మోమిన్‌పేట జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో తీరని సమస్యలు

సమస్యలు తీర్చాలంటున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

బాలురకు చొక్కాలు వచ్చినా.. సరఫరా కాని నిక్కర్లు..

నవాబుపేట మండలంలోని ఎల్లకొండ పాఠశాలలో కొనసాగుతున్న పనులు

వికారాబాద్, జూన్ 12 : విద్యాసంస్థలు ప్రారంభం రోజునే విద్యార్థులకు తప్పని తిప్పలు... ఏళ్ల తరబడి ఉన్న సమస్యలు వెంటాడుతునే ఉన్నాయి. మోమిన్‌పేట మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర పాఠశాలకు బుధవారం వచ్చిన విద్యార్థులకు సమస్యలు స్వాగతం పలుతున్నాయి. పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ లేకపోవడం, పాఠ్య, నోట్ పుస్తకాలు అందకపోవడంతో విద్యార్థులు ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు నత్తనడకన సాగుతున్నాయి. పాఠశాల బోరు గత కొన్ని రోజులుగా మరమ్మతులకు రావడంతో నీటి సమస్య ఏర్పడింది. పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు అయిన తాగునీరు, మూత్రశాలలు వంటివి సైతం లేక పోవడంతో ఈ సారి కూడా విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదని, పాఠశాలకు సైతం పేయింటింగ్‌ను వేయలేకపోవడంతో పాత భవనంలా మారిపోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మోమిన్‌పేట జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. అదే విధంగా మోమిన్‌పేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ వచ్చాయి కాని, కొలతలు సరిగ్గా లేక పోవడంతో విద్యార్థుల కొలతలకు సరిపోవడం లేదు. బాలురకు చొక్కాలు వచ్చాయి కాని.. నిక్కర్లు రాలేవదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. వచ్చిన యూనిఫామ్స్ సైతం విద్యార్థుల కొలతలకు సరిపోకపోవడంతో విద్యార్థులకు పెద్దవిగా అవుతున్నాయి. విద్యార్థుల కొలతల ప్రకారం కుట్టాల్సిన యూనిఫామ్‌ను తరగతుల వారీగా కుట్టడంతో విద్యార్థులకు సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పాఠశాలలో అసంపూర్తిగా మూత్రశాలలు

ప్రారంభానికి ముందే విద్యార్థులకు కష్టాలు

వికారాబాద్ నియోజకవర్గంలోని వికారాబాద్, ధారూరు, మోమిన్‌పేట, మర్పల్లి, బంట్వారం, కోట్‌పల్లి మండలాల్లోని ఆయా పాఠశాలలో పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. కలెక్టర్ ఆదేశాలు తమకు పట్టవన్నట్లు కాంట్రాక్టర్లు, విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు. పాఠశాలలకు అందాల్సిన పాఠ్య, నోట్‌పుస్తకాలు, యూనిఫామ్స్, తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, ప్రహరీ, అదనపు తరగతి గదులు, పాఠశాలలకు పేయింటింగ్ తదితర పనులు పెండింగ్‌లో ఉన్నాయి.

పాఠశాలల్లో కన్పించని మౌలిక సదుపాయాలు

తాండూరు, జూన్ 12: వేసవి సెలవుల్లో ఆట పాటలతో సరదాగా గడిపిన పిల్లలు బుధవారం నుంచి బడిబాట పట్టారు. చిన్నారులు ఒక్కసారిగా పాఠశాలకు వెళ్లాలంటే కాస్త మారాం చేయడంతో తల్లిదండ్రులు దగ్గరుండి పాఠశాలలో చేర్చారు. పాఠశాలల పునఃప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుల తల్లి సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేకపోవడంతో తొలిరోజు విద్యార్థులకు ఇబ్బందులు తప్పలేదు. మధ్యాహ్న భోజనంలో కూడా విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. తాగునీరు, మరుగుదొడ్ల విషయంలో ఇబ్బందులు తప్పలేదు.

మంబాపూర్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల దుస్థితి..

అరకొరగా యూనిఫామ్స్ అందజేత

పరిగి, జూన్ 12 : పాఠశాలల ప్రారంభం రోజే ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్‌తోపాటు యూనిఫామ్స్ అందజేస్తామని ప్రభుత్వం ఊదరగొట్టినా తొలిరోజు అరకొరగానే సరఫరా చేయడం జరిగింది. బుధవారం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు మొదటిరోజు కొంతమందికే వాటిని అందించారు. పరిగి మండల పరిధిలో 60వేల పాఠ్య పుస్తకాలకుగాను 58వేల పైచిలుకు పుస్తకాలు అందాయి. జిల్లా కేంద్రంలో పుస్తకాల స్టాక్ ఉన్నప్పటికీ వాహనంలోఎక్కువ కావడంతో కొంత మేరకు రావాల్సి ఉందని విద్యా శాఖ అధికారులు తెలిపారు. మండలంలో 4018 మంది విద్యార్థులకు 2200, పరిగి మున్సిపల్ పరిధిలో 1995 మందికి 1845 మంది విద్యార్థులకు యూనిఫామ్స్ రాగా, వాటిని పూర్తిస్థాయిలో అందజేయలేదు. పూడూరు మండలంలో 18024 పాఠ్య పుస్తకాలు, 20వేల నోట్‌బుక్స్ అందగా, 4236 మంది విద్యార్థులకుగాను 3050 మందికే యూనిఫామ్స్ అందాయి. దోమ మండలంలో 65560 పాఠ్య పుస్తకాలకుగాను 1200 పుస్తకాలు రావాల్సి ఉన్నది. 5451 మందికిగాను 4454 మందికి యూనిఫామ్స్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేసినట్లు తెలిపారు. కులకచర్ల మండలంలో 24వేల పాఠ్యపుస్తకాలు, 28వేల నోట్‌బుక్స్ అందజేయగా, 5318 విద్యార్థులకు 4826 యూనిఫామ్స్